ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

కందెనకుంటలో ధాన్యం కొనుగోళ్ల వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

- అదనపు కలెక్టర్ బీఎస్ లత
- కందెనకుంటలో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

సారంగాపూర్, మే 24: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత అధికారులను ఆదేశించారు. బీర్‌పూర్ మండలం కందెనకుంటలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆమె తనిఖీ చేశారు. కొనుగోళ్ల వివరాలు తెలుసుకున్నారు. కాగా, మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ విన్నవించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం వెంటనే రైస్‌మిల్లులకు తరలించాలని, తూకం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం సేకరణ త్వరగా పూర్తి చేయాలని ఆదేశవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేరెల్ల సుమన్ గౌడ్, మెరుగు రాజేశం, సుధాకర్, హరీశ్, రవి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

భూ సర్వేకు రైతులు సహకరించాలి

గ్రామంలో చేపట్టే భూసర్వేకు రైతులు సహకరించాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత కోరారు. బీర్‌పూర్ మండలం కొమన్‌పల్లిని భూసర్వే పైలెట్ గ్రామంగా ఎంపిక చేయగా, శనివారం ఆమె రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బీఎస్ లత మాట్లాడుతూ, పైలెట్ గ్రామానికి హద్దులు ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రతి రైతు భూమిని సర్వేయర్ల ద్వారా కొలువడం జరుగుతుందని, రైతులు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని కోరారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, ఏడీ వెంకట్‌రెడ్డి, డీఐ విఠల్, ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీనివాస్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఎండపల్లిలో అధిక వర్షపాతం

జగిత్యాల, మే 24: జిల్లాలో శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం 7 గంటల వరకు ఎండపల్లిలో అధిక వర్షపాతం నమోదైనట్లు జిల్లా వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఎండపల్లిలో 65.8 మిల్లీ మీటర్లు, బుగ్గారంలో 56.5, కొడిమ్యాలలో 54.8, మల్యాలలో 46.3, గొల్లపల్లిలో 44.3, పూడూరులో 39, జగిత్యాలలో 36, ధర్మపురి మండలం నేరెళ్ల, మద్దుట్లలో 31, పొలాసలో 30, ఎండపల్లి మండలం గుల్లకోటలో 28.9, వెల్గటూర్, పెగడపల్లిలో 28, మల్లాపూర్‌లో 18, బీర్పూర్‌లో 16, కథలాపూర్‌లో 12, ఇబ్రహీంపట్నంలో 9.3, మెట్‌పల్లిలో 9, సారంగాపూర్‌లో 8, కోరుట్లలో 4, రాయికల్‌లో స్వల్ప వర్షపాతం నమోదైంది.

సఖీ సేవలపై అవగాహన

జగిత్యాల టౌన్, మే 24: జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తేజస్ ఫౌండేషన్ ట్రస్టు ద్వారా సఖీ సేవలపై అవగాహన కల్పించారు. టోల్‌ఫ్రీ నంబర్ 181, మహిళా హెల్ప్‌లైన్, ఇంటర్నల్ ఫిర్యాదుల బాక్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సఖీ సెంటర్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులు రుణాలు చెల్లించాలి

మేడిపల్లి, మే 24: రైతులు తీసుకున్న దీర్ఘకాలిక, పంట రుణాలు సకాలంలో చెల్లించాలని మేడిపల్లి పీఏసీఎస్ చైర్మన్ మిట్టపెల్లి రమేశ్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. వాయిదా పద్ధతిలో తీసుకున్న రుణాల కిస్తులు సక్రమంగా చెల్లించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు.

విజయవంతం చేయాలి

జగిత్యాల రూరల్, మే 24: హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఉద్యమకారుల ఫోరం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ జువ్వాజి శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యమకారుల డిమాండ్లు, సమస్యలపై చర్చిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి కవులు, కళాకారులు, మేధావులు, రాజకీయ పార్టీల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

సీడ్స్ ప్రాసెసింగ్ వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్

- జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్
- విత్తనాల తయారీ కేంద్రాల పరిశీలన

మారుతీనగర్, మే 24: రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ సూచించారు. మెట్‌పల్లి పట్టణంలోని సాయి సీడ్ కార్పోరేషన్, సీడ్ ప్లాంట్‌లో ఉపయోగించే ముడిసరుకులను శనివారం ఆయన వ్యవసాయాధికారులతో కలిసి తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, సంచులపై తయారీ తేది నమోదు చేయాలని, విక్రయించిన విత్తనాల వివరాలు ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్లాంట్ నిర్వాహకుడు కృష్ణను హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఏడీఏ రమేశ్, ఏవో దీపిక పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, మే 24: ఏకీన్‌పూర్‌లోని అయ్యప్ప సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ పరిశీలించారు. బిల్ బుక్‌లు, స్టాక్ వివరాలు, రికార్డులను తనిఖీ చేశారు. ప్లాంట్‌లో విత్తనాలు తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ తిరుపతి, ఏవోలు నాగమణి, దీపిక, ఏఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పాలనాధికారి పరీక్ష పకడ్బందీగా చేపట్టాలి

సమావేశానికి హాజరైన కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్, తదితరులు

జగిత్యాల, మే 24: గ్రామ పాలనాధికారి పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ ఆదేశించారు. గ్రామ పాలనాధికారి పరీక్షల నిర్వహణపై శనివారం ఆయన హైదరాబాద్ నుంచి ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్షలు ఉంటుందని, ఇందుకు జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలు, 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలన్నారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టీయూహెచ్‌కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలన్నారు. పరీక్ష కేంద్రాల రూట్‌లలో బస్సులు నడపాలన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జగిత్యాల రూరల్, మే 24: జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ స్వామిరెడ్డి తల్లి అనుమవ్వ మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శనివారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఏఎంసీ మాజీ చైర్మన్ దామోదర్ రావు, ప్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, తదితరులున్నారు.

గోశాలకు విరాళం

మారుతీనగర్, మే 24: మెట్‌పల్లి పట్టణ శివారులోని శివాలయం వద్ద గల గోశాల షెడ్డు నిర్మాణానికి హైదరాబాద్‌కు చెందిన నువ్వుల వ్యాపారి ఈశ్వర్ శనివారం రూ.11,000 అందజేశారు. షెడ్డు నిర్మాణ నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, జాతీయ వైద్య విధాన రాజ్యాంగ సవరణ, ఆమోద నూతన కమిటీ మెంబర్‌గా నియమితులైన మెట్‌పల్లి ఐఎంఏ పట్టణాధ్యక్షుడు డాక్టర్ గంగాసాగర్ దంపతులను వారు శాలువాతో సత్కరించారు. ఇక్కడ షెడ్డు నిర్మాణ నిర్వాహకులు, సభ్యులు అరుణ్‌కుమార్, గంటేడి విజయ్, తదితరులున్నారు.

పిడుగుపాటుకు ఎలక్ట్రికల్ పరికరాలు దగ్ధం

ధర్మపురి, మే 24: ధర్మపురి పట్టణంలోని తోట్లవాడకు చెందిన రవీందర్ ఇంటిపై పిడుగు వేయడంతో ఇంటి గోడతో పాటు ఎలక్ట్రికల్ పరికరాలు దగ్ధమయ్యాయి. ధర్మపురిలో శనివారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. రవీందర్‌కు చెందిన మూడంతస్తుల భవనంపై పిడుగు పడడంతో ఆ ఇంట్లో అద్దెకు ఉంటున్న పలువురి టీవీలు, ఫ్యాన్లు దగ్ధమయ్యాయి.

గంజాయి పట్టివేత

ధర్మపురి, మే 24: ధర్మపురి పట్టణంలో ఓ యువకుడు గంజాయి విక్రయించే ప్రయత్నం చేస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ ఉదయ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన సయ్యద్ అమీర్ శనివారం గంజాయి విక్రయించడానికి ప్రయత్నిస్తుండగా అందిన సమాచారం మేరకు పట్టుకున్నట్లు పేర్కొన్నారు. అతని వద్ద సుమారు రూ.8 వేల విలువైన 311 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పాలిసెట్‌లో విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, మే 24: పట్టణ శివారులోని అక్షర పాఠశాల విద్యార్థి పాలెపు కార్తీకేయ పాలిసెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 53వ ర్యాంక్ సాధించినట్లు పాఠశాల నిర్వాహకులు వెంకట సిద్ధార్థ, ప్రియాంక తెలిపారు. అలాగే, పాఠశాల విద్యార్థులు ఆదిత్య రాహుల్ 2035, కోట శశాంక్ 2100 ర్యాంక్ సాధించినట్లు పేర్కొన్నారు.

లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

పెగడపల్లి: దరఖాస్తుదారు సర్టిఫికెట్లు పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి

సారంగాపూర్/మల్లాపూర్/కథలాపూర్/పెగడపల్లి/ రాయికల్ / కోరుట్ల రూరల్/ మల్యాల / కోరుట్ల, మే 24: కోరుట్ల, రాయికల్ మున్సిపల్ కార్యాలయాలతో పాటు సారంగాపూర్, మల్లాపూర్, కథలాపూర్, పెగడపల్లి, కోరుట్ల, మల్యాల మండల పరిషత్ కార్యాలయాల్లో శనివారం రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాయికల్, కోరుట్ల మున్సిపల్ కమిషనర్లు మనోహర్, మారుతీ ప్రసాద్, ఎంపీడీవోలు చౌడారపు గంగాధర్, శశికుమార్‌రెడ్డి, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, వోదెల రామకృష్ణ , అవునూరి స్వాతి, ఆయా బ్యాంక్‌ల మేనేజర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★KNR తీగలగుట్టపల్లిలో KCR బిల్డింగ్ దగ్గర అయోధ్యనగర్‌లో 50 & 30 ఫీట్ల రోడ్లతో 194 చ.గ.ల టు ఫేసింగ్ ప్లాటు అమ్మబడును. సెల్: 96183 37209, 76710 65100.
NTK-330283

WANTED

jobs Apply Now!

★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

FINANCE

★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

ఎస్సారెస్పీ ప్రధాన కాలువలో పూడికతీత

ఎస్సారెస్పీ కాలువలో పూడికతీత పనులు చేపడుతున్న ఉపాధి కూలీలు

పెగడపల్లి, మే 24: మండలంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మండల పరిధిలోని ఎస్సారెస్పీ ప్రధాన కాలువలో దోమలకుంట, ఐతుపల్లి, పెగడపల్లి, నందగిరి, నామాపూర్, మ్యాకవెంకయ్యపల్లి, నర్సింహుని పేట, ఎల్లాపూర్, రాంబద్రునిపల్లి, నంచర్ల గ్రామాలకు చెందిన ఉపాధి కూలీలు పూడికతీత పనులు చేపడుతున్నారు. ప్రతి రోజూ సుమారు 1300 మంది పనులు చేపడుతుండడంతో కూలీలకు ఉపాధితో పాటు ప్రధాన కాలువలో పూడిక సమస్య తొలగిపోతుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నెలచివరి వరకు ప్రధాన కాలువల్లో పూడికతీత పనులు చేపడుతామని, అనంతరం డిస్ట్రిబ్యూటరీ కాలువల్లో పూడిక, చెట్లు, ముళ్ల పొదల తొలగింపు పనులు చేపడుతామని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీవో అనిల్‌కుమార్ తెలిపారు.

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఉపాధ్యాయులు

రాయికల్, మే 24: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం నిర్వహించగా, ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థుల నైపుణ్యానికి అనుగుణంగా బోధన చేయాలన్నారు. అనంతరం ఉపాధ్యాయుడు దొంతి సతీశ్ తయారు చేసిన ఆంగ్ల స్టోరీ కార్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మండల రిసోర్స్ పర్సన్లు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాములు నాయక్, మండల విద్యాధికారి రాఘవులు, మున్సిపల్ మాజీ చైర్మన్ మోర హన్మాండ్లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక వైభవాన్ని భావితరాలకు అందించాలి

రాయికల్, మే 24: మన దేశ చారిత్రక వైభవాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. పట్టణంలోని చారిత్రక కట్టడమైన త్రికూట ఆలయంలో శనివారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో డీఈవోను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీవైఎంఎస్ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల స్వామి యాదవ్, తపస్ జిల్లా బాధ్యుడు చెరుకు మహేశ్వర శర్మ, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పొన్నం రమేశ్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గాజెంగి రాజేశం, ఆలయ కమిటీ చైర్మన్ మచ్చ శ్రీధర్, అర్చకుడు సతీశ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు అర్హులకే ఇవ్వాలి

మల్లాపూర్, మే 24: మండలంలో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలు అర్హులకే అందించాలని ఓబులాపూర్ గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘాల రాష్ట్ర నేత, న్యాయవాది ఎర్ర రమేశ్ శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శశికుమార్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ జీవో ప్రకారం గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను వేసినప్పటికీ, వారికి ఎలాంటి సంబంధం లేకుండా ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో అర్హులను పక్కన పెట్టి కొందరు నాయకులు ఇష్టానుసారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని, కొంత మంది వద్ద డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. అలాగే, రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సిబిల్ స్కోర్‌తో ఎలాంటి సంబంధం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు ప్రకటనల ద్వారా తెలిపినప్పటికీ కింది స్థాయిలో అమలు కావడం లేదని స్పష్టం చేశారు.

హనుమాన్ పెద్ద జయంత్యుత్సవాల ఆదాయం @ రూ. 1.51 కోట్లు

మల్యాల, మే 24: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో ఈనెల 20 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించిన హనుమాన్ పెద్ద జయంత్యుత్సవాల్లో వివిధ సేవల రూపంలో ఆలయానికి రూ. 1.51 కోట్ల ఆదాయం సమకూరినట్లు ఈవో శ్రీకాంతరావు తెలిపారు. కేశఖండనం టికెట్ల విక్రయం ద్వారా రూ. 8,51,450, మాల విరమణ టికెట్ల విక్రయం ద్వారా రూ. 30,56,100, ప్రత్యేక దర్శనం టికెట్ల విక్రయం ద్వారా రూ. 23,04,800, లడ్డూ ప్రసాదం విక్రయం ద్వారా రూ. 79,14,200, పులిహోర టికెట్ల విక్రయం ద్వారా రూ. 10,45,3200 రాగా, ఆలయానికి మొత్తంగా రూ. 1,51,72,470 ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు.

ధర్మపురి, కొండగట్టులో భక్తుల రద్దీ

మల్యాల, మే 24: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. ఆలయ ఈవో శ్రీకాంతరావు భక్తుల రద్దీని గమనిస్తూ క్యూలైన్లను క్రమబద్ధీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు హరిహరనాథ్, చంద్రశేఖర్, సునీల్, ఆలయ ఇన్‌స్పెక్టర్ అశోక్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి, మే 24: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామివారలను దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

మెగా వైద్య శిబిరానికి స్పందన

గ్రామస్థులకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

కోరుట్ల, మే 24: పట్టణంలోని పద్మశాలీ కులోన్నతి సంఘ భవనంలో శనివారం పద్మశాలీ యువత ఆధ్వర్యంలో మెడికవర్ దవాఖాన సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. సుమారు 200 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దవాఖాన వైద్యులు నాగరాజు, అబ్దుల్ వారిస్, ఉస్మానీ, దవాఖాన సెంటర్ హెడ్ కిరణ్ పాల్గొన్నారు.

పరామర్శ

మేడిపల్లి, మే 24 : జగిత్యాల జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వొద్దినేని హరిచరణ్‌రావు తండ్రి సురేందర్‌రావు అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. కాగా, శనివారం హరిచరణ్‌రావును జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పరామర్శించారు. సురేందర్‌రావు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, ఏఎంసీ చైర్మన్లు శీలం ప్రియాంక, ప్రవీణ్, నాగేశ్వర్‌రావు తదితరులున్నారు.

సురేందర్‌రావు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ వసంత, తదితరులు

ఏటీఎం కార్డు దొంగిలించి నగదు విత్‌డ్రా

సారంగాపూర్, మే 24: బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లి గ్రామానికి చెందిన మెరుగు సత్తయ్య అనే వ్యక్తి షాపులో నుంచి ఏటీఎం కార్డును గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గత నెలలో, ఈనెలలో పలు దఫాలుగా ఏటీఎం నుంచి రూ. 92,500 విత్‌డ్రా చేశారు. కాగా, బాధితుడు బ్యాంక్‌కు వెళ్లి వివరాలు తెలుసుకొని మోసపోయానని గుర్తించాడు. శనివారం బీర్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

చెత్తతో ఎరువు తయారు చేయాలి

డంప్ యార్డును పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి టౌన్ , మే 24: పట్టణంలో సేకరించిన తడి చెత్తతో ఎరువు తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ నిర్వాహకులకు సూచించారు. పట్టణ శివారులోని డంప్ యార్డును శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, బయోమైనింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డీఈ నాగేశ్వర్‌రావు, ఏఈ తిరుపతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ విష్ణు, ముజీబ్, బయోమైనింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గోవుల అక్రమ రవాణాను నియంత్రించాలి

మెట్‌పల్లి, మే 24: గోవుల అక్రమ రవాణాను నియంత్రించాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం సీఐ అనిల్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. గోరక్షణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. అలాగే, సబ్‌కలెక్టర్, తహసీల్ కార్యాలయాల్లో కూడా వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు మర్రి భాస్కర్, పోహార్ తుక్కారాం, అరిగెల సత్యనారాయణ, గుండు ప్రభాకర్, వేములవాడ రాజశేఖర్, రమేశ్, వినయ్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా సందీప్

ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు, సిబ్బంది

కోరుట్ల, మే 24: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా సందీప్ నియమితులయ్యారు. ప్రస్తుతం అదే కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనను ప్రిన్సిపాల్‌గా నియమిస్తూ కళాశాల విద్య కమిషనరేట్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించారు. కాగా, ప్రిన్సిపాల్ సందీప్‌ను కళాశాల అధ్యాపకులు, సిబ్బంది శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాల, మే 24: భారీ వర్షాలు ఉన్నందున వినియోగదారులు, రైతులు విద్యుత్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని జగిత్యాల ఎస్ఈ సాలియా నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెగిపడిన, వేలాడుతున్న విద్యుత్ తీగలను తాకవద్దన్నారు. ఇండ్లల్లో బట్టలు ఆరవేసేందుకు ప్లాస్టిక్ తీగలనే ఉపయోగించాలని పేర్కొన్నారు. స్తంభం నుంచి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లు దండెం, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. పశువులు ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాల వద్దకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. సెల్‌ఫోన్ చార్జింగ్ పెట్టి తడి చేతులతో పట్టుకొని మాట్లాడితే షాక్ వస్తుందని తెలిపారు. కరెంట్ సమస్య ఉంటే వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు.

ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ

ఉపాధ్యాయుడికి ప్రోత్సాహక బహుమతి అందజేస్తున్న రిసోర్స్‌పర్సన్

కథలాపూర్, మే 24: కథలాపూర్ జడ్పీ హైస్కూల్‌లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఐదు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న అంశాలతో విద్యార్థులకు ఆధునిక పద్ధతుల్లో బోధించాలని రిసోర్స్ పర్సన్లు సూచించారు. శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న అంశాలపై పరీక్షలు నిర్వహించగా, ప్రతిభ చూపిన ఉపాధ్యాయులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో లోకిని శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో జాతీయ సమైక్యతను పెంపొందించాలి

సైనికులకు సంఘీభావం తెలుపుతున్న